కష్టపడి పనిచేస్తే సముచిత స్థానం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- యువజన విభాగం మండలాధ్యక్షుడిగా కార్తీక్ నియామకం


కార్తీక్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు. ఏప్రిల్ 12 : బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడిగా తాళ్ల కార్తీక్ ఎంపికయ్యారు. శుక్రవారం నియామక పత్రాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో యువకుల పాత్ర కీలకమని తెలిపారు. పార్టీలో పని చేసే వారిని గుర్తించి న్యాయం చేస్తామని చెప్పారు. పార్టీ పటిష్టత కోసం కష్టపడి పని చేయాలని కోరారు. అదే విధంగా శనివారం చేవెళ్లలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించడానికి సీఎం కేసీఆర్ వస్తున్నారని నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పార్టీ మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు. ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి ఆనేగౌని అంజయ్యగౌడ్ కాకి దశరథ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, ఎలుక మేఘనాథ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, ఉపాధ్యక్షుడు సామ మహేందర్‌రెడ్డి, దామోదర్‌గౌడ్ గుయ్యని సామయ్య, యూత్ నాయకులు బొక్క దీక్షిత్ రెడ్డి, రామకృష్ణ, రామాంజనేయులు, డైరెక్టర్ పొట్టి ఆనంద్, సామ ప్రకాశ్‌రెడ్డి, దేవీలాల్ నాయక్, పాండు బర్కం వెంకటేశ్, రవీందర్, ప్రశాంత్‌చారి, మోహన్‌రెడ్డి, సురుసాని సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, శ్రీనివాస్, జంగయ్య, గోపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నరేందర్‌గౌడ్, కాకి రాములు, గోపర్ధన్, జగన్మోహన్‌రెడ్డి, ఉదయ్, ఉమాకాంత్‌రెడ్డి, పాండు, అంజయ్య, నర్సింహ, యాదయ్య, శేఖర్ గుప్తా, సురేశ్, రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా విజయలక్ష్మి

విజయలక్ష్మికి నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఏప్రిల్12: మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా విజయలక్ష్మిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం విజయలక్ష్మికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీగా, మహిళా విభాగంలో క్రియాశీలకంగా పనిచేయడం వలన విజయ లక్ష్మికి పదవి అప్పగించామని, పార్టీ పై నిబద్ధతతో పని చేస్తారని ఆమెకు పేరుం దన్నారు. నియోజక వర్గంలో మహిళా విభాగాన్ని పటిష్టం చేయడానికి ఆమెకు పదవి ఇచ్చినట్లు పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ఎప్పుడు సముచిత స్థానం ఉంటుం దన్నారు. అందరూ కష్ట పడి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా మహిళా విభాగాన్ని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయ వంతం చేయాలి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఏప్రిల్12: చేవెళ్లలో తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు మహేశ్వరం నియోజక వర్గం నుంచి భారీగా తరలి రావాలని మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. చేవెళ్ల పార్ల మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త కంకణ బద్ధులై తరలి రావాలన్నారు. ప్రజా ఆశీర్వాద సభ సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి డివిజన్, వార్డుల నుంచి బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు, ప్రజాప్రతి నిధులు, విద్యార్థి సంఘాలు, మహిళా విభాగం, కార్మిక విభాగం, యువజన విభాగాల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటలకు సభ ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు.

ఇంటి వద్దకే సీతారాముల తలంబ్రాలు

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 12: భద్రాచలంలో ఈ నెల 17న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ తలంబ్రాలు ఇంటి వద్దకే డెలివరీ చేసేందుకు ఆర్టీసీ లాజిస్ట్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తలంబ్రాలు కావాల్సిన వారు రూ.151 చెల్లించి రశీదు ను లాజిస్టిక్ కేంద్రాల వద్ద ఈ నెల 18వ తేదీ లోపు బుక్ చేసుకోవాలని అధికారులు తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్ డిపో-2లో లాజిస్టిక్ సెంటర్‌లో ఈ మేరకు తలంబ్రాల బుకింగ్ ప్రారంభమైంది. లాజిస్టిక్ సెంటర్ ఏజెంట్ ఆధ్వర్యంలో వినియోగదారుల పేర్లను నమోదు చేసుకుని రశీదును అందజేస్తున్నారు. దిల్‌సుఖ్‌నగర్-2 లాజిస్టిక్ కేంద్రం నుంచి పార్శిళ్లను పికప్, డోర్ డెలివరీ సౌకర్యం కూడా కల్పించినట్లు అధికారులు తెలిపారు.

అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

బండ్లగూడ, ఏప్రిల్ 12: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని రాజేంద్రనగర్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు పచ్చ నర్సింగ్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈనెల 14న అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుతున్నట్లు తెలిపారు. స్థానికులతో పాటు ప్రజలందరూ పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో మహనీయుల ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి రగడం పల్లి శ్రావణ్, ఉత్సవాల కమిటీ వ్యవస్థాపకుడు జీవన్‌దాస్, నాయకులు దయానంద్, పంబాల రాజు, మహత్మ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బహుళ అంతస్థుల నిర్మాణాలు అరికట్టాలి

బహుళ అంతస్తుల నిర్మాణాల ప్రతులను విడుదల చేస్తున్న ప్రతినిధులు

రవీంద్రభారతి,ఏప్రిల్12 : అబిడ్స్ సమీపంలో నిర్మిస్తున్న 42 అంతస్తుల భవనానికి అనుమతిని రద్దు చేయాలని అవినీతి నిర్మూలన ధర్మయుద్ధ సంఘం జీహెచ్ఎంసీని డిమాండ్ చేసింది. లేని పక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశంలో సంఘం అధ్యక్షుడు శివకాంత్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం. పురుషోత్తం మాట్లాడుతూ.. భవన నిర్మాణం వల్ల స్థానికులు ఇబ్బందులను ఎదుర్కొన వలసి వస్తుందని, జీహెచ్ఎంసీ కమిషనర్, సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించామన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అనుమతిని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

చేవెళ్ల సభకు భారీగా తరలిరావాలి

మణికొండలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు మల్లేశ్, రామకృష్ణారెడ్డి

మణికొండ, ఏప్రిల్ 12: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు చేవెళ్లలో బీఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లాలని రాజేంద్రనగర్ మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్‌ముదిరాజ్, మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మణికొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేయాలని అన్నారు. శనివారం నిర్వహించే భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల నుంచి తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

మూడు రోజుల కార్యక్రమం ప్రారంభం

మణికొండ, ఏప్రిల్ 12: గండిపేట్‌లోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఐక్యరాజ్య సమితి నమూనా(సీబీఐటీ) 2024 మూడు రోజుల అవగాహన కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. నగరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ హైకోర్టు ఈవీ వేణుగోపాల్, ఎన్ఆర్ఐ మహేశ్ బిగాల, కళాశాల ప్రిన్సిపాల్ సీవీ నర్సింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సంబంధాలు, దౌత్య విధానాలపై చర్చించారు. విమర్శనాత్మక ఆలోచన, ప్రసంగాలు, చర్చలు, నైపుణ్యాలను అభివృద్ధిపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సీబీఐటీ మున్ డైరెక్టర్ షగుప్తా పర్వీన్ పాల్గొన్నారు.

పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీపీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల క్యాంపెన్ కమిటీ కన్వీనర్‌గా తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటంతోపాటు పార్టీ అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు. అదే విధంగా పార్టీ అభ్యర్థుల విజయం కోసం క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు.

-సైదాబాద్

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాజీ సీఎం కేసీఆర్ పేదల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశాన్ని శుక్రవారం గండిమైస మ్మ ఆలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, అనునిత్యం కేసీఆర్ వెంట ఉంటూ, పేదల కోసం పాటుపడే బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లాగా శ్రమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బండసూరి, సునీల్‌బిడ్లాన్, డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, అనిల్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, కె.సదానంద్, బబ్లూసింగ్, అంటోని,రాజేశ్, నర్సింహ, కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

- కాచిగూడ

చేవెళ్ల సభను విజయవంతం చేద్దాం

మాట్లాడుతున్న మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ

ఆర్కేపురం, ఏప్రిల్ 12 : చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పేర్కొన్నారు. శనివారం చేవెళ్లలో జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం గ్రీన్‌హిల్స్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్‌లో కొట్లాడింది బీఆర్ఎస్ ఎంపీలు మాత్రమేనని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి నేతృత్వంలో పనిచేసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని మాజీ సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, శ్రీమన్నారాయణ, రమేశ్ కుర్మ, దుబ్బాక శేఖర్, ఫరీద్ పాషా, శ్రీకాంత్‌గౌడ్, కుమార్, మహేందర్, సోమన్న తదితరులు ఉన్నారు.

విరిగిన చెట్టు..తప్పిన ప్రమాదం

నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్ మెయిన్‌రోడ్డులో కిషన్‌రావు దవాఖానకు ఎదురుగా ఉన్న ఓ పెద్ద చెట్టు నేలకూలింది. రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. రహదారిపై చెట్టు పడడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ వై.అమృత ఘటనా స్థలానికి వచ్చి డీఆర్ఎఫ్ సిబ్బందిని పిలించి కొమ్మలను తొలగింపజేశారు.

- అంబర్‌పేట

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

వాటర్ డ్రైన్ పైపులైను పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, ఏప్రిల్ 12: మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ జె.ప్రభుదాస్ అన్నారు. ఆయన డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైపులైను పనులను శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరుగుతున్నటువంటి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు ఉల్లెం బాల్‌రాజ్, శేఖర్ గౌడ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

తన్మయికి ప్రథమ బహుమతి

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 12 : సైఫాబాద్ సైన్స్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న తన్మయి ఓయూ ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ కాంపీటీషన్‌లో ప్రథమ బహుమతి సాధించింది. ఏప్రిల్ మొదటి వారంలో ఓయూలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో క్లాసికల్ డ్యాన్స్‌లో కళాశాలకు చెందిన డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిణి తన్మయి ప్రథమ బహుమతిని సాధించింది. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్ అభినందించారు.

సదానంద స్వామికి డాక్టరేట్

కందుకూరు, ఏప్రిల్ 12 : మండల పరిధిలోని అన్నోజిగూడ గ్రామానికి చెందిన కాకి సదానంద స్వామి ముదిరాజ్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేష, డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేయడంతో ఆయనకు వైస్ చాన్స్‌లర్ డాక్టరు అమోస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ అవార్డు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని సదానంద తెలిపారు. కార్యక్రమంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ చిన్నా రావు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

కాచిగూడ, ఏప్రిల్ 12: జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో రేపు ఉదయం 9:30 నుంచి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కరాటే మాస్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ..బీపీ, షుగర్, ఫిజియోథెరపీ, దంతవైద్యం నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథిగా హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహా లక్ష్మి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చిస్‌కు ఎన్‌సీసీఐ గుర్తింపు

మాట్లాడుతున్న టీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ భాస్కర్

సుల్తాన్‌బజార్,ఏప్రిల్ 12. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చిస్(టీసీసీ)కు నేషనల్ కౌన్సిల్ చర్చిస్ ఆఫ్ ఇండియా గుర్తింపు నివ్వడాన్ని స్వాగతి స్తున్నట్లు టీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి. భాస్కర్ అన్నారు. శుక్రవారం రాంకోఠిలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చిస్ నాల్గో వార్షికోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 1 ప్రధాన చర్చిలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చిస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీసీసీ నూతన ఛైర్మన్‌గా బిషప్ పద్మారావు, వైస్ ఛైర్మన్‌గా ఎంఏ డానియల్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ టి. భాస్కర్, కోశాధికారిగా రాబర్ట్ సూర్యప్రకాశ్, 34 మంది కార్యవర్గ సభ్యులు, బోర్డు సభ్యులు ఎన్నికయ్యారు

ఎలహంక రైల్లో దొంగతనం

కాచిగూడ, ఏప్రిల్ 12: ఎలహంక రైల్లో ప్రయాణికురాలి మంగళసూత్రాన్ని దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. హిందుపూర్‌నకు చెందిన వేమనపల్లి భారతి ఎలహంక రైల్లో కాచిగూడకు వస్తుండగా అలంపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు రైల్లోకి ప్రవేశించి మెడలోని 47 గ్రాముల మంగళసూత్రాన్ని లాక్కొని పారిపోయారు. కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో భారతి శుక్రవారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం మహబూబ్‌నగర్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

పవన్‌కు పరామర్శ

వైఫై బార్ అండ్ రెస్టారెంట్ గొడవలో మూడు రోజుల క్రితం తీవ్రంగా గాయపడిన నాగుల్‌చింతకు చెందిన పవన్‌ను శుక్రవారం అస్త్ర వైద్యశాలలో మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ పరామర్శించారు. గొడవ కారణాలను అడిగి తెలుసుకున్నారు. పవన్‌పై దాడి చేసి మెడపై బ్లేడ్‌తో గాయపర్చడంతో 36 కుట్లు పడ్డాయని పేర్కొన్నారు. మొగల్‌పుర పోలీసులు దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో అంబరీ దినేశ్, సచిన్ ఉన్నారు.

- చాంద్రాయణగుట్ట

ఈస్ట్ జోన్ డీసీపీని కలిసిన ఫైట్ ఫర్ రైట్ సభ్యులు

శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ వ్యాయామ శాలను పరిశీలించేందుకు వచ్చిన ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్, సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్ లను ఫైట్‌ఫర్‌రైట్ ఛీఫ్ కన్వీనర్ రిఢేశ్ జాగిర్దార్, ప్రవీణ్ పాండ్యా, హనుమాన్ వ్యాయామ శాల స్కూల్ సెక్రటరీ మైథిలీ శరణ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

-సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 12